# నీటి వనరుల పరిరక్షణ

* ప్రాణికీ, ప్రగతికీ అనుసంధానమైనది నీరు.
* అందుకే జల వనరులను కాపాడుకోవాలి.
* ఇంటి ఆవరణలో, వ్యవసాయక్షేత్రంలో ఎక్కడ వీలయితే అక్కడ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి.





* ఇందువల్ల వర్షాభావ పరిస్థితుల్ని ఎదుర్కోవచ్చు.
* జలవనరుల్లో చెరువులు కీలకమైనవి. వాటిని కాలుష్యం నుంచి రక్షించుకోవడం ముఖ్యం






* భూగోళంపై 71 శాతానికి నీరు ఉంది ఇందులో అవసరాలకు ఉపయోగపడే స్వచ్ఛమైన కేవలం 2.7 శాతం మాత్రమే. ఈ 2.7 శాతం నీటిలో 75.2 శాతం ధ్రువ ప్రాంతాల్లో మంచురూపంలో ఘనీభవించి ఉండగా 22.6 శాతం నీరు భూగర్భంలో ఉంటుంది.





* ఏడాదిలో 52 రోజులే వర్షం
* భూగర్భ జల శాఖ అధికారుల సూచలన ప్రకారం ఏడాదిలో 52 రోజుల పాటు వర్షపాతం నమోదవుతుంది.
* వర్షపు నీటిని సద్వినియోగ పర్చుకునేలా ప్రతిరైతూ తనకున్న ప్రతి ఎకరం భూమిలో సెంటు భూమి మేర ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి.
* 52 రోజుల పాటు కురిసే వర్షంలో పది రోజుల పాటు వర్షం నీరు ఈ గుంతల్లో పడినా 5 లక్షల లీటర్ల నీరు దానిలోనికి చేరుతుంది.




* అందులో 2 లక్షల లీటర్ల నీరు ఆవిరిగా పోయినా, 3 లక్షల లీటర్ల నీరు భూమిలో నిలువ ఉంటుంది.
* దీంతో నేలలో తేమ కలిగి ఉండటంతో పాటు రైతుల పంట సాగులో నీటి కొరత సమస్య కొంత మేరకు అధిగమించవచ్చు.
* చెరువుల పూడికతీతలో ఒక ట్రాక్టర్ మట్టి పూడిక తీస్తే 3 క్యూబిక్ మీటర్ల మేర పూడిక తీసినట్లవుతుంది.
* దీని స్థానంలో చెరువులో 3 వేల లీటర్ల మేర నీటి నిల్వ సామర్ధ్యం పెరుగుతుంది.
* ప్రతి గ్రామంలోని ప్రజలు ఆయా గ్రామాలలోని చెరువులు, కుంటల మట్టిని మెట్ట పొలాలకు ఒండ్రు మట్టిగా తోలే కార్యక్రమాన్ని అతి ముఖ్యమైనదిగా భావించి అతి పెద్దస్థాయిలో చేపట్టి, చెరువుల నీరు నిలుపుకునే శక్తిని పెంచడంతోబాటు, మెట్టపంటలు సమృద్ధిగా పండించుకోండి. ఒండ్రు మట్టి నేలలో నీటినింకజేసే శక్తిని పెంచుతుంది.





* ప్రతిరైతు మెట్టసేద్యం కాంటూర్లలోనే చేపట్టండి - అనగా వాలుకడ్డంగా దున్నండి, వాలుకడ్డంగా విత్తండి, వాలుకడ్డంగా అంతరకృషి చేయండి. ఎక్కువపడిన వాన చినుకు అక్కడే ఇంకనీయండి. దొంగవానల నుపయోగించుకుని కాంటూరులో లోతు వేసవి దుక్కులు చేయండి.
* చెరువులు అలుగులు పారే లెవల్‌లో నీరు నిలిచే ప్రాంతం చుట్టూరా వట్టి వేరు 15 సెం.మీ యెడంలో నాటి చెరువలు మేటవేసుకోకుండా కాపాడుకోవచ్చు.
* నీరు పుష్కలంగా వున్నపుడు, కరువునీటి పరిస్థితులను మరచిపోక, ఒక్క బొట్టునీటిని కూడా వృధా చేయకండి. ఆయకట్టుల క్రింద, చెరువులక్రింద, బావుల క్రింద కాలువలను, చేయగలిగినంతవరకు, సిమెంటు కాంక్రీటుతో నిర్మించండి. వారబంధి స్వతసిద్ధంగా పాటించడం.





* గ్రామాలలో ప్రతి మంచి నీటి బోరు బావిదగ్గర ఒక సిమెంటు హౌజు నిర్మించి పశువులు త్రాగడానికెల్లప్పుడు నీటి నందుబాటులో ఉంచండి. వృధాగా పోయే నీటితో ఒక "రెయిన్‌ట్రీ" (నిద్రగన్నేరు) వృక్షాన్ని తప్పక పెంచండి. ఆ చెట్టు నీరుతేడే వారిని, పశువులను ఆదరిస్తుంది.
* నేలలను ఏవిధంగానయినా పచ్చగా వుంచితేనే భూగర్భజలరీఛార్జీ జరుగుతుంది.



